# SLIP TEST - 1

## Syllabus : మాతృభావన & బాలకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

1. ప్రతి పదార్థము వ్రాయండి. 4 మా.

   శివరాజంతట మేల్మొసుంగు దెరలో – స్నిగ్ధాంబుద ఛాయలో
   నవ సౌదామిని బోలు నా యవన కాంతా రత్నమున్ భక్తిగా
   రవముల్ వాఱగ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్య హైం
   దవ భూజంగమ పుణ్యదేవతలు మాతా! తప్పు సైరింపుమీ !

2. ఈ క్రింది పద్యాన్ని పాదభంగం కలుగకుండా పూరించండి మరియు భావాన్ని వ్రాయండి. 4 మా.
   మార్కులు :

   "ఆ యేమీ! యొక రాణి వాసమును ..................
   ...........................................................
   ...........................................................
   ................................. యౌద్ధత్యమోర్వన్ జుమీ "

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** 4 × 2 = 8 మా.

3. గడియారం వేంకట శేషశాస్త్రి గారిని గురించి వ్రాయండి.
4. మాతా! తప్పు సైరింపుమీ అన్న శివాజీపై మీ అభిప్రాయమేమి ?
5. సోన్ దేవుని మనస్తత్వాన్ని మీ సొంత మాటల్లో వ్రాయండి.
6. అయోధ్యను వివరించండి.

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. క్రింది పర్యాయపదాలకు సంబంధించిన పదాన్ని గుర్తించండి.
   మగువ, కొమ్మ, పడతి, ఇంతి = ...............
8. క్రింది పదానికి వ్యుత్పత్త్యర్థములను వ్రాయండి.
   పురంధ్రి = ................
9. ఈ క్రింది పదాన్ని విడదీసి రాయండి.
   భక్తురాలు = .....................
10. క్రింద ఇచ్చిన లక్షణాన్ని బట్టి అది ఏ అలంకారమో చెప్పండి.
    ఏదయినా విషయాన్నీ ఉన్నది ఉన్నట్లుగా వర్ణించి చెబితే దానిని .................... అలంకారం అంటారు.
11. శార్దూల పద్యపాదాల్లో వరుసగా ఏ ఏ గణాలు వస్తాయి.
    జ. ................
12. 'అనల జ్యోతుల నీపతి వ్రతల బాపాచారులైడాయుభూ' ఈ పద్య పాదానికి గురు లఘువులను గుర్తించండి.
13. స్త్రీలను గౌరవించడాన్ని ప్రోత్సహిస్తూ రెండు సూక్తులు తెల్పండి.
    1.
    2.
14. "యవనకాంత బంధించబడింది" వ్యతిరేకార్థక వాక్యం వ్రాయండి.
15. "నన్ను క్షమించండి" అని సోన్‌దేవుడున్నాడు. ఇది ఏ రకమైన వ్యాకమో (ప్రత్యక్ష / పరోక్ష) గుర్తించండి.

# SLIP TEST - 2

## Syllabus : మాతృభావన & బాలకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థమును రాయండి.** 4 మా.

"ఆ-యేమీ! యొక రాణివాసమును బుణ్యావాసమున్ దెచ్చినా
వా? యేహైందవుడైన నీ గతి నమర్యాదన్ బ్రవర్తించునే ?
మా యాజ్ఞన్ గమనింపవో ? జయమదోన్మాదంబునన్ రేగి, నీ
యాయుస్సూత్రములీవ త్రుంచుకొనెదో ? యౌద్ధత్య మోర్వన్‌జుమీ!"

**2. ఈ క్రింది పద్యాన్ని పూరించండి. భావాన్ని వ్రాయండి.** 4 మా.

"శివరాజంతట మేల్మొసుంగు ..................
............................................................
............................................................
.................................. మాతా! తప్పు సైరింపుమీ!"

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత: 8 మార్కులు** 4 × 2 = 8 మా.

3. మాతృభావన పాఠ్యభాగ నేపథ్యాన్ని వివరించండి.
4. వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధానం తెల్పండి.
5. రామలక్ష్మణులు ఉత్తమ విద్యార్థులని ఎలా చెప్పగలవు ?
6. శివాజీ యవనకాంతపట్ల చూపిన ఆదరాభిమానాలు తెల్పండి.

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. గీత గీసిన పదానికి సరైన పర్యాయపదాన్ని గుర్తించండి.
దేవుని మీద ఆజ్ఞ పెట్టరాదు.
ఎ) ఒట్టు, ప్రమాణం  బి) ఆనుట, ఆన్చుట  సి) భారం, బరువు
8. చరణము వలన ఉత్తేజం పెరుగుతుంది. ఈ వాక్యంలో గీత గీసిన పదానికి నానార్థమును గుర్తించండి.
ఎ) కిరణము, పద్యపాదము  బి) కంకణాలు, అందెలు  సి) అడుగులు, ముద్రలు
9. ఈ క్రింది వాక్యంలో గీత గీసిన పదానికి వికృతిపదం రాయండి.
"మన పుణ్యం మనల్ని కాపాడుతుంది"
10. ఈ క్రింది వాక్యంలో గీత గీసిన పదానికి ప్రకృతిపదం రాయండి.
క్రమశిక్షణ గలవారికి బాగ్గెము పెరుగుతుంది.
11. మదోన్మాదము ప్రమాదాన్ని తెస్తుంది. గీత గీసిన పదాన్ని విడదీయండి.
12. గుణౌద్ధత్యము కూడా పనికిరాదు. గీత గీసిన పదానికి సంధిపేరు తెల్పండి.
13. గడియారం వేంకట శేషశాస్త్రి 'మాతృభావన'లో పతివ్రతలుగా తెల్పారు.
ఎ) సీత, సావిత్రి, అనసూయ  బి) లక్ష్మీ, సరస్వతి, పార్వతి  సి) లత, లలిత, కవిత
14. శివాజీ సైన్యాధికారి ఎవరు ?
ఎ) అహమద్  బి) మౌలానా  సి) అబ్బాజి సోన్‌దేవుడు
15. గడియారం వేంకట శేషశాస్త్రి గారు .............. గ్రామానికి చెందినవారు.
ఎ) కడప  బి) జమ్మలమడుగు  సి) నెమళ్ళదిన్నె

# SLIP TEST - 3

## Syllabus : జానపదుని జాబు, బాలకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది పరిచిత గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **4 మా.**

"డబ్బు లేని చదువు ఇబ్బందుల చేటు. వచ్చే ఏడాదయినా చదువుతానో, చదవనో, కాలం కరిగిపోయేకొద్దీ స్నేహాలు పాతబడిపోతుంటాయి. కొత్త పరిచయాలు కలిగే కొలది పాత పరిచయాలు అడుగున పడిపోతూ ఉంటాయి. ఇది ప్రపంచ స్వభావం. కనుక ఈ సెలవులకు మా ఊరు వస్తావనే అనుకొంటున్నాను. నీ వంటి ఆర్ద్ర హృదయుడు పల్లెటూళ్ళు వచ్చి ఇచ్చట ప్రజలు పడే కష్టాల్నీ – కష్టాలు తొలగిపోతే పల్లెటూళ్ళు మానవ సంఘానికి ఈయగల ఆనందాన్ని చూస్తే ఎప్పటికైనా మంచిది. ఏ విషయము వెంటనే తెల్పాలి. నారింజపళ్ళు, వెలగపళ్ళు, కొబ్బరికుండీలూ జాగ్రత్త చేసి పెడతాను. తప్పకుండా రావాలి".

**ప్రశ్నలు :**
1. లేఖ రచయిత ఏమి జాగ్రత్త పెడతానన్నాడు ?
2. ప్రపంచ స్వభావం ఏమిటి ?
3. డబ్బు లేని చదువు ఎలాంటిది ?
4. ఈ పేరాలో ఒక సంధి పదం గుర్తించి వ్రాయండి.

**2.** "గ్రామోద్ధరణ అంటే పత్రికల్లో రాసుకుంటే పనికాదు. ఉపన్యాసాలిస్తే పనికాదు. రోడ్లవెంట మోటారుకార్లలో నాలుగు సార్లు తిరిగితే నాలుగువందలు భత్యాలు కొడితే పనికాదు. అవన్నీ రూపాయిని 16 బెట్టి గుణించినట్లే వ్యర్థాలు. కాగితం మీద కోట్లు, కోట్లు సంఖ్యలు వేసుకొని 'ఇంతధనం ఉంది నాకు' అని సంతోషించడం ఎట్లో అవన్నీ అట్లే. ఈ ఊహ ఆ క్షణంలో తట్టింది నాకు. ఆశ్చర్యం కలిగింది. ప్రజా సముదాయం కోరే ప్రత్యక్ష ఫలం ఆడంబరం కాదు. **4 మా.**

**ప్రశ్నలు :**
1. గ్రామోద్ధరణం అంటే ఏమి కాదు ?
2. రచయిత దృష్టిలో వ్యర్థాలు ఏవి ?
3. ప్రజా సముదాయం కోరే ప్రత్యక్ష ఫలం ఏది కాదు.
4. మోటారుకార్లలో తిరిగి భత్యాలు కొట్టేవారు ఎవరు ?

(పై పరిచిత గద్యం చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి)

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** **4 × 2 = 8 మా.**

3. 'జానపదుని జాబు' పాఠ్యాంశ ప్రక్రియ : లేఖని రాయండి.
4. 'కాలం చాలా విలువైనది' ఎందుకు ?
5. దశరథుని పుత్రజననం గురించి రాయండి ?
6. భగీరథ ప్రయత్నం అనే జాతీయం ఎలా ఏర్పడింది ? (లేక) బద్ధకం వదలాలంటే ఏమి చేయాలి ?

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. జాతీయాన్ని వివరించుట : పురిటిలోనే సంధి కొట్టడం.
8. ఈ జాతీయాన్ని వాక్య ప్రయోగం చేయండి : ఉన్నదంతా ఊడ్చుకుపోవడం.
9. సందిని విడదీయుట : పట్టపగలు = ................ + ..............
10. సంధి పేరు తెల్పండి : ఆహాహా = .....................
11. సంధి సూత్రం రాయండి. <u>ఏమేమి</u> (సంధి పదం)
12. ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.
    "రాము పాఠం చదివి అర్థం చేసికొన్నాడు".
    ఎ) సామాన్య    బి) సంయుక్త    సి) సంశ్లిష్ట
13. "రామకృష్ణ వివేకానందులు గురు శిష్యులు" ఈ వాక్యాన్ని సామాన్య వాక్యాలుగా రాయండి.
14. శీను బడికి వచ్చాడు.
    జాన్ రెడ్డి బడికి వచ్చాడు
    హస్మత్ బడికి వచ్చింది
    ఈ వాక్యాలను కలిపి రాయండి.
15. "సీత సంగీతం మరియు నృత్యం నేర్చుకుంది" ఈ వాక్యం సంయుక్త వాక్యమో, సంశ్లిష్ట వాక్యమో తెల్పండి.

# SLIP TEST - 4

## Syllabus : జానపదుని జాబు, అయోధ్యాకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది పరిచిత గద్యాలను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 మా.**

కోతలు అయినవి. కొందరు కోతలు కోయగానే నూర్చివేసికొంటారు. కొందరు కుప్పలు వేసుకొని వేసవికాలం తలసూపగానే చైత్రారంభంలో నూర్చుకొంటారు. కుప్పలు చేలోనే వేస్తారు. కుప్పలు చుట్టూ పైరులు చక్కగా పెరుగుతుంటాయి. నీటి బోదెకు దగ్గరగా ఉన్న చేలో కోటయ్య కుప్పవేశాడు. కాలువ ఇంకా ఎండిపోలేదు. బోదె కన్నం తెగి కుప్పచేలో నీరు పడింది. బోదె కన్నం కట్టివేసి, చేలో పడ్డ నీరు పోయేలాగా పిల్లబోదెలు తీసి గట్టుపై కోటయ్య నేనూ కూర్చున్నాం.

**ప్రశ్నలు :** 1. కోతలను రైతులు ఎప్పుడు నూర్చుకొంటారు ?
2. కోటయ్య కుప్ప ఎక్కడ వేశాడు ?
3. కోటయ్య చేలో నీరు ఎందుకు పడింది ?
4. పేరాను చదివి మీరు ఒక ప్రశ్న తయారుచేయండి ?

**2.** బాల/అయోధ్యకాండ నుండి కొన్ని వాక్యాలు ఇవ్వబడ్డాయి. వానిని సరైన క్రమంలో సంఘటనను అనుసరించి వ్రాయండి. **4 మా.**

అ. జనకుడు తన కుమార్తెలైన సీతను, ఊర్మిళను రామలక్ష్మణులకు తన తమ్ముడు కుశధ్వజుని కుమార్తెలైన మాండవిని, శ్రుతకీర్తులను భరత శత్రుఘ్నులకి ఇచ్చి వివాహం జరిపించారు.
ఆ. శివధనస్సును ఎక్కుపెట్టగలవాడే సీతకు తగిన భర్త అన్నాడు.
ఇ. తాటక వధతో దుష్టసంహారానికి పూనుకున్నాడు రాముడు.
ఈ. ధనుర్విద్యయందు ఆరితేరిన రాముని చేయి సోకినంతనే ఆ ధనస్సు వంగింది.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** **4 × 2 = 8 మా.**

3. "పల్లెటూళ్ళ ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టినిళ్ళు" దీన్ని సమర్థించండి.
4. భరతుని "పాదుకా పట్టాభిషేకాన్ని" గురించి వ్రాయండి.
5. రామాయణం ఆధారంగా "చెప్పుడు మాటలు చేటుకు కారణం" అని నీవు ఎలా సమర్థిస్తావు ?
6. "పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నవి" దీన్ని గురించి వ్రాయండి.

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. "పట్నాల్లో రూపాయిని .............. లాగా ఖర్చుపెడతారు" (సూక్తి)
ఎ) పావలా  బి) అణాలా  సి) దమ్మిడి
8. నినాదం : కష్టం రైతులదీ, ఫలితం ఎవరిది ?
ఎ) రాజులది  బి) జమిందారులది  సి) కామందులది
9. నా తల్లిదండ్రులు కడుపులు మాడ్చుకొని నాకు చదువు చెప్పిస్తున్నారు.
పై వాక్యంలో జాతీయాన్ని గుర్తించి వ్రాయండి.
ఎ) తల్లిదండ్రులు  బి) కడుపు మాడ్చుకొని  సి) చదువు
10. సంధి పదాన్ని విడదీసి వ్రాయండి : పల్లెటూరు
ఎ) పల్లె + టూరు  బి) పల్లె + లూరు  సి) పల్లె + ఊరు
11. నారింజ పండ్లు ఏ సమాసమో గుర్తించండి.
ఎ) ద్వంద్వ  బి) ద్విగు  సి) సంభావనా పూర్వపద కర్మధారయము
12. గ్రామోద్ధరణ విగ్రహవాక్యం : సరైన దానిని గుర్తించండి.
ఎ) గ్రామాల యొక్క ఉద్దరణం  బి) గ్రామముల యందు ఉద్ధరణ
13. పాత పరిచయాలు సరైన విగ్రహవాక్యాన్ని గుర్తించండి.
ఎ) పాత యందు పరిచయం  బి) పాతదైన పరిచయం
14. క్రింది వానిలో గ్రాంథిక వచనాన్ని గుర్తించండి.
ఎ) కోటయ్య కుప్పవేసియున్నాడు  బి) కోటయ్య కుప్పను వేసియున్నాడు
సి) కోటయ్య కుప్పేశాడు  డి) కోటయ్య కుప్పవేశాడు
15. కర్తరీ వాక్యాన్ని కర్మణీ వాక్యంగా వ్రాయండి.
"కుప్పలను చేలలోనే వేస్తారు"
ఎ) కుప్పలు చేలలోనే వేయబడతాయి  బి) చేలలోనే కుప్పలు వేస్తారు

# SLIP TEST - 5

## Syllabus : శతక మధురిమ : అయోధ్యాకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. ప్రతిపదార్థము :** **4 మా.**

నీరము తప్తలోహమున నిల్చియనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినోదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తమ గొల్చువారికిన్

**2. పద్యపూరణము - భావము వ్రాయుము.** **4 మా.**

కరిరాజున్ బిసతంతు ..................................
...........................................................
...........................................................
.................................. సుధా ధారానుకారోక్తులన్.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** **4 × 2 = 8 మా.**

3. సజ్జన లక్షణాలను పేర్కొనండి ?
4. శతకం అనే ప్రక్రియను వివరించండి.
5. శ్రీరాముడు వనవాసానికి ఎలా వెళ్ళాడు.
6. పాత్ర స్వభావం - కైకేయి

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. గీత గీసిన పదానికి అర్థం వ్రాయండి.
<u>ఉత్తములు</u> ప్రపంచమంతా ఒకే కుటుంబంగా భావిస్తారు.
ఎ) ధీరులు బి) నీచులు సి) గొప్పవారు
8. <u>దాశరథీ!</u> కరుణాపయోనిధి. గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థము రాయండి.
ఎ) దశరథ మహారాజు బి) దశరథుని కుమారుడు (రాముడు)
9. మొక్కలకు <u>నీరము</u> పోస్తే బాగా ఎదుగుతాయి (పర్యాయపదాలు)
నీరము : ............... , ...............
10. <u>మూర్ఖులు</u> ఎవరినీ అర్థం చేసికోరు. వికృతి రాయండి.
ఎ) బుద్ధిహీనులు బి) మొరకులు సి) బుద్ధిమంతులు
11. "నీ కరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నారము" - వాక్యం అలంకారమును గుర్తించండి.
ఎ) ఛేకానుప్రాసాలంకారం బి) ఉత్ప్రేక్షాలంకారం సి) వృత్త్యానుప్రాసాలంకారం
12. ఒకే హల్లు అనేకమార్లు వస్తే అది ఏ అలంకారం గుర్తించండి.
ఎ) లాటానుప్రాసాలంకారం బి) ఛేకానుప్రాసాలంకారం సి) వృత్త్యానుప్రాసాలంకారం
13. మకుటం అంటే ఏమిటి ?
ఎ) కిరీటం బి) ఆయుధం సి) కుటీరం
14. "సుభాషిత రత్నావళి"ని రచించిన కవి ఎవరు ?
ఎ) ఏనుగు లక్ష్మణకవి బి) వసురాయకవి సి) వెంకయ్య
15. "సుమతీ శతకము"లోని మకుటాన్ని గుర్తించండి.
ఎ) భాస్కర బి) సుమతి సి) కుమారా!

# SLIP TEST - 6

## Syllabus : శతక మధురిమ : అయోధ్యాకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. ప్రతిపదార్థము :** **4 మా.**

కరిరాజున్ బిసతంతు సంతతులచేగట్టన్ విజృంభించువా
దురు వజ్రంబు శిరీష పుష్పములచే నూహించు భేదింప దీ
పు రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణంబుం జిందు యత్నించు ని
ద్ధరణిన్ మూర్ఖుల దెల్పునెవ్వడు సుధాధారాను కారోక్తులకున్.

**2. ఈ క్రింది పద్యమును పూరించండి. భావాన్ని రాయండి.** **4 మా.**

ఉరుగుణవంతు డొడ్లు తన ..................
............................................................
............................................................
.................................. తాలిమినీయదె వెన్న భాస్కరా!

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** **4 × 2 = 8 మా.**

3. "ధర్మవర్తనులను నిందించడం వల్ల ప్రయోజనం లేదు" ఈ విషయాన్ని సోదాహరణలతో రాయండి.
4. నైతిక విలువ అంటే ఏమిటి ? మీరు గమనించిన కొన్ని నైతిక విలువల్ని రాయండి.
5. మూర్ఖుల స్వభావం ఎలా ఉంటుంది ?
6. "కఠిన శిల కన్నీటికి కరుగుతుందా? కైకేయి మారలేదు" కవి చెప్పిన ఈ మాటలను బట్టి కైక మనః ప్రవృత్తిని నీవు ఏమి గ్రహించావో వివరించండి.

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. "శ్రీరామరక్ష" ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారు ?
ఎ) సర్వరక్షకము బి) సర్వభక్షికము సి) సర్వశిక్షికము
8. 'చెప్పుడు మాటలు' ఈ పదాన్ని సొంతవాక్యంలో ప్రయోగించండి.
9. "దీనియందు నీరు నిలిచియుంటుంది"
ఎ) పయోనిధి బి) నది సి) మేఘం
10. వేమన శతకాన్ని రచించింది ఎవరు ?
ఎ) వేమన బి) బద్దెన సి) మారద వెంకయ్య
11. లక్ష్మి ఎప్పుడు వచ్చి చేరుతుంది ?
ఎ) దీనులకు, అనాదలను, కష్టాలలో ఉన్నవారిని ఆదరించినప్పుడు.
బి) నిరుపేదలను కసరు కొనినప్పుడు
12. లవణాబ్ధి అనగా
ఎ) ఉప్పు బి) సముద్రం సి) ఉప్పు సముద్రం
13. 'మధుకణంబు' - అర్థం తెల్పండి.
ఎ) మధువు బి) కణము సి) తేనెబొట్టు
14. 'భక్త చింతామణి' శతకాన్ని రచించిన కవి
ఎ) లక్ష్మణకవి బి) వెంగమాంబ సి) వడ్డాది సుబ్బారాయకవి
15. 'రామదాసు' అనే పేరు ఏ కవిది?
ఎ) కబీరు బి) తులసీదాసు సి) కంచర్ల గోపన్న

# SLIP TEST - 7

## Syllabus : శతక మధురిమ : అయోధ్యాకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. ప్రతిపదార్థము వ్రాయండి.** **4 మా.**

ఉరుగుణవంతు డొడ్లు తన కొండపకారము సేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొక పట్టున నైనను గీడు జేయగా
నెఱుగడు : నిక్కమేకద యదెట్లన గవ్వము బట్టి యెంతయున్
దరువగ జొచ్చినం బెరుగు తాలిమినీయదె వెన్న భాస్కరా !

**2. ఈ క్రింది పద్యాన్ని పూరించండి. భావాన్ని వ్రాయండి.** **4 మా.**

స్థిరతర ధర్మవర్తన ..................
...........................................................
...........................................................
................................. నందున నేమి కొఱంత భాస్కరా!

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు** **4 × 2 = 8 మా.**

3. మనుష్యులు ఎవరిని సేవిస్తే ఎలా అవుతారో ఉదాహరణతో తెల్పండి.
4. కరిరాజున్ బిసతంతు ............. అనే పద్యభావాన్ని సొంతమాటల్లో తెల్పండి.
5. శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణం ఏమిటి ?
6. "మీరు లేకుండా స్వర్గసుఖాలు లభించినా ఇష్టపడను" అన్న సీత మాటలను బట్టి మీరేమి గ్రహించారు.

**III. భాషాంశాలు : 9 మార్కులు**

7. కైక మాటలకు స్పృహ కోల్పోయింది ఎవరు ?
ఎ) రాముడు బి) భరతుడు సి) దశరథుడు
8. శ్రీరాముడిని తోడ్కొని రావలసినదిగా కైకేయి ఎవరిని ఆజ్ఞాపించింది ?
ఎ) భరతుడిని బి) లక్ష్మణుడిని సి) సుమంత్రుణ్ణి
9. సభలోని వారంతా శ్రీరామపట్టాభిషేకాన్ని సమర్థిస్తూ ......... చేశారు
ఎ) జేజేలు బి) హర్షధ్వానాలు సి) కేరింతలు
10. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం తనను తాను అలంకరించుకొన్నది ఎవరు ?
ఎ) లంక బి) కోసల సి) అయోధ్య
11. సంతోషాలకు పొంగకపోవడం.
బాధలకు కుంగకపోవడం – ఇవి ఎవరి లక్షణాలు
ఎ) ధీరుడు బి) బీరుడు సి) స్థితప్రజ్ఞుని
12. "నాయనా శ్రీరాముణ్ణి తండ్రిలాగా సీతను తల్లిగా భావించు" అని చెప్పింది ఎవరు ?
ఎ) కౌసల్య బి) సుమిత్ర సి) కైక
13. శృంగిబేరపురమునకు రాజు ఎవరు ?
ఎ) భరద్వాజుడు బి) సుమంత్రుడు సి) గుహుడు
14. చిత్రకూట పర్వతంపై లక్ష్మణుడు వేటితో కుటీరాన్ని నిర్మించాడు.
ఎ) వెదురు బి) మారేడు సి) నేరేడు కర్రలతో
15. భరతుడు – చేరుకొని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.
ఎ) నందిగ్రామం బి) గోమతి సి) వేదశ్రుతి

# SLIP TEST - 8

## Syllabus : సముద్ర లంఘనం : అరణ్యకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

1. తన చూపంబుధిమీద జూచి ................ లఘించుచోన్ –

   ఈ పద్యానికి ప్రతిపదార్థము వ్రాయండి. **4 మా.**

2. సముద్ర లంఘనం పాఠ్యభాగ నేపథ్యము వ్రాయండి. **2 మా.**

3. సముద్ర లంఘనం పాఠ్యభాగ కవి పరిచయము తెలపండి ? **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 10 మార్కులు**

1. గిరిగ్రుంగదొక్కి చెంగు ............ భావం రాయండి. **2 మా.**

2. హనుమంతుడు లంకవైపు ఎలా ఎగిరాడు ? **2 మా.**

3. దండకారణ్యం గురించి తెలపండి ? **2 మా.**

4. అకంపనుడు రావణునికి ఇచ్చిన ఉపాయము గురించి తెలపండి ? **2 మా.**

5. మారీచుడు రావణునికి చేసిన హితబోధ ఏమిటి ? **2 మా.**

**III. భాషాంశాలు : 7 మార్కులు**

1. సీతాన్వేషణలో రామలక్ష్మణులు కిష్కింధలో ఎవరితో స్నేహం చేశారు ?

   ఎ) ఆంజనేయుడు  బి) సుగ్రీవుడు  సి) వాలి  డి) అంగదుడు

2. హనుమంతుని వేగము దేనితో సమానమైనది ?

   ఎ) నీరు  బి) కారు  సి) విమానము  డి) గాలి

3. సముద్రాన్ని వార్ధి అని కూడా అంటారు.

   గీత గీసిన పదానికి వికృతి తెలపండి.

4. అమరులు వ్యుత్పత్త్యర్థము తెలపండి ?

5. హనుమంతుడు ఆకాశములోకి ఎగిరాడు. వికృతి తెలపండి.

6. వాడుగొట్టి – విడదీసి రాయండి.

7. కూటము యొక్క అగ్రము.

   దీనిని సమాసపదముగా మార్చండి.

# SLIP TEST - 9

## Syllabus : సముద్ర లంఘనం : అరణ్యకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

1. "తన చూపంబుధి మీద .................. లంఘించుచోన్" పద్య పూరణ చేసి భావము రాయండి. **4 మా.**
2. ప్రబంధ ప్రక్రియను వివరించండి. **2 మా.**
3. శ్రీరాముని పాత్ర స్వభావము తెలపండి ? **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత : 10 మార్కులు**

1. మహావేగముతో వెదుతున్న హనుమంతుని జూచి దేవతలు ఏమనుకున్నారు ? **2 మా.**
2. హనుమంతుని బలమును గురించి తెలపండి. **2 మా.**
3. రామలక్ష్మణులు శూర్పణఖతో ఏవిధముగా పరిహాసమాడారు ? **2 మా.**
4. హనుమంతుడు ఆకాశములోకి ఎగిరినప్పుడు సమీపములోని వారికి ఏమనిపించింది ? **2 మా.**
5. సముద్రతీరములో హనుమంతుడు, జాంబవంతుడు, అంగదుడు వానరులు సంభాషణ 4 వాక్యాలలో రాయండి. **2 మా.**

**III. భాషాంశాలు : 7 మార్కులు**

1. వివరములో సర్వమున్నది. గీత గీసిన పదానికి సమానార్థక పదాలు రాయండి.
2. దక్షిణ దిశ యముని స్థానము. గీత గీసిన పదానికి వికృతి రాయండి.
3. ఉదధి దీనికి వ్యుత్పత్యర్థము తెలపండి.
4. హరియపుడు – విడదీసి రాయండి.
5. శ్రవణద్వంద్వము – విగ్రహవాక్యము తెలపండి.
6. 'యమకము' అను అలంకారము గురించి తెలపండి.

# SLIP TEST - 10

## Syllabus : గోరంతదీపాలు : అరణ్యకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

1. విద్యానగరం ఒక విద్యాలయం కదా? దాని ఆవరణ వాతావరణము ఎలా ఉంది ? **4 మా.**
2. గోరంతదీపాలు రచయిత గురించి తెలపండి ? **2 మా.**
3. గోరంత దీపాలు నేపథ్యము తెలపండి ? **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 10 మార్కులు**

1. రావణాసురుడు అపహరించుకు వెళ్తున్న సమయములో సీత ఆశతో చేసిన ప్రయత్నము ఏమిటి ? **2 మా.**
2. గోరంత దీపాలు కథానిక ద్వారా మీరు గ్రహించిన 5 విషయములు రాయండి. **4 మా.**
3. ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకాలే నేస్తాలు. అనే వాక్యములో మీరు ఏకీభవిస్తారా ? ఎందుకు ? **2 మా.**
4. వృద్ధుని గొప్పతనాన్ని గురించి తెలపండి. **2 మా.**

**III. భాషాంశాలు : 7 మార్కులు**

1. <u>రాజు–మకుటం</u> ఈ పదమును ఉపయోగిస్తూ సొంతవాక్యం రాయండి.
2. ఆశీర్వాదం – అర్థము తెలపండి.
3. రాజు నానార్థము తెలపండి.
4. పక్షి పర్యాయపదము తెలపండి.
5. మౌని వ్యుత్పత్త్యర్థం తెలపండి.
6. 'చింతాకు' విడదీసి రాయండి.
7. పల్లె + ఊరు కలిపి రాయండి.

# SLIP TEST - 11

## Syllabus : గోరంతదీపాలు : కిష్కింధకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

1. 'అవును బాబు అతను నిజంగా అదృష్టవంతుడే' ఈ మాటలు ఎవరు ఎవరితో ఏ సందర్భంలో అన్నారు? **2 మా.**
2. వార పత్రికలో చదివిన కథ ఏమిటి ? **2 మా.**
3. మీ బడి మీ ఇల్లు ప్రశాంతముగా ఉండాలంటే ఏమి చెయ్యాలి ? ఏమి చెయ్యకూడదు ? **2 మా.**
4. కథా ప్రక్రియను వివరించండి. **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు**

1. సీతాన్వేషణలో సుగ్రీవుని ఆజ్ఞను తెలపండి ? **2 మా.**
2. వృద్ధునికి యువకునికి మధ్య సంబంధం ఎలాంటిది ? **2 మా.**
3. సుగ్రీవుని పాత్ర స్వభావము వివరించండి ? **4 మా.**

**III. భాషాంశాలు : 9 మార్కులు** **1 × 9 = 9 మా.**

1. "గుడిసె" – "దీపం" ఉపయోగించి సొంతవాక్యము రాయండి.
2. "సంజవెలుగు" అర్థము తెలపండి.
3. "కొమ్మ" నానార్థములు వ్రాయండి.
4. 'మౌని' వ్యుత్పత్త్యర్థము వ్రాయండి.
5. 'ముద్దుటుంగరము' విడదీయండి.
6. "రామయ్య" ఇది ఏ సంధి ?
7. నదు + అడవి = కలిపి రాయండి.
8. అకార సంధికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
9. పక్షములు గలది – దీని వ్యుత్పత్త్యకి మూలపదము ఏది ?

# SLIP TEST - 12

## Syllabus : భిక్ష : అరణ్యకాండ

### I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు

1. భిక్ష పాఠ్యాంశ నేపథ్యము వివరించండి. **2 మా.**
2. వేద పురాణశాస్త్ర .............. ఘల్లుఘల్లనన్ పద్యాన్ని పూరించి భావము వ్రాయండి. **4 మా.**
3. ఓ మునీశ్వర వినవయ్యా ............... పద్యభావం **2 మా.**

### II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 10 మార్కులు

1. భిక్ష పాఠ్యభాగ సారాంశమును పది వాక్యాలలో తెలపండి ? **4 మా.**
2. వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి. **2 మా.**
3. దశరథుని పాత్ర స్వభావము వివరించండి. **2 మా.**
4. జటాయువు పాత్ర స్వభావాన్ని వివరించండి. **2 మా.**

### III. భాషాంశాలు : 7 మార్కులు

1. వనిత – పర్యాయపదములు తెలపండి.
2. భుక్తిశాల – వాక్య ప్రయోగము చెయ్యండి.
3. దేశభాషలందు తెలుగు లెస్స అని రాయలు లెస్సగా పలికెను. నానార్థము తెలపండి.
4. విద్య – వికృతి పదము తెలపండి.
5. బిచ్చము – దీనికి ప్రకృతి పదము తెలపండి.
6. 'వనజము' వ్యుత్పత్త్యర్థము తెలపండి.
7. పుణ్యాంగన – విడదీసి రాయండి.

# SLIP TEST - 13

## Syllabus : భిక్ష : అరణ్యకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు.**

1. అనవుడు నల్లనవ్వి .................... ప్రతిపదార్థము — **4 మా.**
2. భిక్ష పాఠ్యభాగ కవి పరిచయము — **2 మా.**
3. 'ముందు నుయ్యి – వెనుక గొయ్యి' అని మారీచునకు గలిగిన భావం గురించి తెలపండి. — **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 8 మార్కులు**

1. కోపం తగ్గించుకోవడం మంచిదని చెప్తూ మిత్రునికి లేఖ వ్రాయండి. — **4 మా.**
2. సీతాపహరణం గురించి తెలపండి. — **4 మా.**

**III. భాషాంశాలు : 7 మార్కులు** — **1 × 7 = 7 మా.**

1. పసిడి – పర్యాయ పదమును తెలపండి.
2. అంగన – అర్థము తెలపండి.
3. గురుడు – నానార్థము తెలపండి.
4. యాత్ర – వికృతిపదం రాయండి.
5. విద్దె – ప్రకృతిపదం రాయండి.
6. పారాశర్యుండు – వ్యుత్పత్త్యర్థము తెలియజేయండి.
7. మునీశ్వర – ఇది ఏ సంధి ?
8. హనుమంతుడు సముద్రమును లంఘించెను. — **1 × 2 = 2 మా.**

   మహాత్ములకు సాధ్యము కానిది లేదు కదా.

   దీనిలోని అలంకారము తెలిపి వివరించండి.

# SLIP TEST - 14

## Syllabus : అరణ్యకాండ - కిష్కింధకాండ

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు.**

**1.** క్రింది వాక్యములను సంఘటన క్రమంలో అమర్చుము. **4 మా.**

1. శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.
2. ఋష్యమూక పర్వతం నుండి రామలక్ష్మణులను చూశాడు సుగ్రీవుడు
3. దక్షిణ దిక్కుకు అంగదుని నాయకత్వంలో వానరసేనను పంపాడు సుగ్రీవుడు.
4. వాలితో వైరమునకు కారణము రామునికి తెలిపాడు సుగ్రీవుడు.

2. మారీచుని పాత్ర స్వభావాన్ని తెలపండి. **2 మా.**

3. వాలి పాత్ర స్వభావము తెలపండి. **2 మా.**

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 10 మార్కులు**

1. రావణునితో కొత్త ఆశలు రేకెత్తించిన శూర్పణఖ మాటలు ఏవి ? **2 మా.**
2. వాలి ఋష్యమూక పర్వతం మీదకు ఎందుకు వెళ్ళడు ? **2 మా.**
3. శ్రీరాముని బలాన్ని సుగ్రీవుడు ఏవిధంగా తెలుసుకున్నాడు ? **2 మా.**
4. రామ సుగ్రీవులను కలపడానికి హనుమంతుడు చూపిన నేర్పు ఏమిటి ? **2 మా.**
5. "నీ చేతిలో చావడం కన్నా రాముని చేతిలో చావడం నయం" అన్న మారీచుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు? **2 మా.**

**III. భాషాంశాలు : 7 మార్కులు**

1. "ముందు నుయ్యి వెనుక గొయ్యి" ఈ జాతీయమును అర్థము తెలిపి వాక్యము రాయండి.
2. "పూసగుచ్చినట్లు" దీనిని ఏ సందర్భములో ఉపయోగిస్తారు.
3. పోలీసులను చూడగానే దొంగలకు గుండెలలో రాయి పడ్డట్టయింది. దీనిలో జాతీయాన్ని గుర్తించండి.
4. "పెడచెవినబెట్టు" అర్థము తెలపండి.
5. "సుగ్రీవాజ్ఞ" వాక్య ప్రయోగము చెయ్యండి.
6. "కనులెర్ర జేయుట" ఎప్పుడు ప్రయోగిస్తారు.
7. "అగస్త్యభ్రాత" అనే జాతీయము ఏ సందర్భములో ఉపయోగిస్తారు.

# SLIP TEST - 15

## Syllabus : వాచకంలోని చిత్రగ్రీవం, ఉపవాచకంలోని సుందరకాండ, యుద్ధకాండల నుండి SLIP TEST కు తగిన ప్రశ్నావళి

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 2 = 8 మా.**

పొదుపు మానవ జీవితానికి అత్యవసరము. పొదుపులేని మానవుడు దారం తెగిన గాలిపటం వంటివాడు. పొదుపు చేయకుండా అడ్డుపడే వాటిల్లో అతి ముఖ్యమైనవి కోరికలు. ఇవి మానవుణ్ణి మానసికంగా బలహీనుణ్ణి చేస్తాయి. ధనం, జలం, భాషణం వంటి విషయాలతో పొదుపు పాటించడం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు. పొదుపును నిర్లక్ష్యం చేస్తే అప్పులు చేయక తప్పదు. అప్పు చేయడం వలన మనం వ్యక్తిత్వాన్ని కోల్పోతాము.

ప్రశ్నలు :

అ) ఏయే విషయాలలో పొదుపు పాటించాలి ?

ఆ) పొదుపులేని మానవుణ్ణి దేనితో పోల్చారు ?

ఇ) అప్పు చేయడం వలన దేనిని కోల్పోతాము ?

ఈ)పై పేరా ఆధారంతో ఒక ప్రశ్న తయారుచేసి రాయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2. క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 4 = 4 మా.**

అనువాదకథ – ప్రక్రియను గూర్చి రాయండి.

**3. క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 8 = 8 మా.**

మీ పరిసరాల్లోని ఏదైనా ఒక పక్షి లేక జంతువును గూర్చి ఒక <u>కథనాన్ని</u> రాయండి.

(లేదా)

సీతారాములు హనుమంతునికి ఇచ్చిన ఆనవాలు ఏమిటి ? ఎందుకు ? సీత చెప్పిన కథ ఏమిటి ?

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. చిత్రగ్రీవం పెంపకం <u>అనురాగం</u>తో సాగింది. (గీత గీసిన పదానికి అర్థం రాయండి) 1 మా.

5. చిత్రగ్రీవం <u>పశ్చాత్తాపం</u> పొందింది. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి) 1 మా.

6. ఇంకా ఎగిరే ప్రయత్నాలేం లేవా? భయమా ? (ఇది ఏ రకమైన వాక్యం) 1 మా.

7. <u>శ్రద్ధాసక్తులు</u> అనే పద సంబంధాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. 2 మా.

# SLIP TEST - 16

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 2 = 8 మా.**

తెలుగు సాహిత్యంలోని పంచకావ్యాల్లో మనుచరిత్రను మొట్టమొదట లెక్క పెడతారు. ఆంధ్ర ప్రబంధ కవులలో అల్లసాని పెద్దనకే ప్రథమ పూజ చేస్తారు. తెలుగులో ఆదికవి నన్నయ, కవిబ్రహ్మ తిక్కన, శంభుదాసుడు ఎఱ్ఱన, కవి సార్వభౌముడు శ్రీనాధుడు, భక్తకవి బమ్మెరపోతన వంటి కవులు చాలామంది ఉన్నారు. అయినా సాహితీ రంగంలో కొంచెం ఎత్తుగా కనిపించే నేర్పరి ఆంధ్ర కవితా పితామహ బిరుదాంకితులు అల్లసాని పెద్దనే. కారణమేమనగా శ్రీకృష్ణ దేవరాయలు పెద్దనకు పెద్దపీట వేయటమే. పెద్దన సహజంగా ఉన్నతుడు కావటానికి కారణమేమనగా పూర్వ కవులు శుభలక్షణాలన్నీ ఆయనలో కేంద్రీకృతం కావటమే!

**ప్రశ్నలు :**

అ) పంచ కావ్యాల్లో మొదటిది ఏది ?

ఆ) తెలుగులో ఆది కవి ఎవరు ?

ఇ) అల్లసాని పెద్దనకు గల బిరుదమేమి ?

ఈ)ఈ పై పేరా చదివి ఒక ప్రశ్న తయారుచేసి రాయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2. క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.** **1 × 4 = 4 మా.**

పక్షి ప్రపంచంలోని మనోహర దృశ్యాలు ఎన్ని ? అవి ఏవి ?

**3. క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **1 × 8 = 8 మా.**

అంతరించిపోతున్న పక్షిజాతులను కాపాడమని వేడుకొన్న పక్షులకు – బాలలకు మధ్య జరిగిన సంభాషణను ఊహించి రాయండి.

(లేదా)

"చూసి రమ్మంటే – కాల్చి వచ్చాడు" అనే సామెత పుట్టుకను గూర్చి వివరించండి.

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. చిత్రగ్రీవం <u>జవసత్త్వాలను</u> సంతరించుకుంది (గీత గీసిన పదానికి అర్థం రాయండి. **1 మా.**

5. దుక్కి టెద్దులా <u>రంకె</u> వేశాడు (గీత గీసిన సదానికి పర్యాయపదాలు రాయండి) **1 మా.**

6. మీరంతా మేడ మీద పడుకోవచ్చు. (ఇది ఏ రకమైన వాక్యం) **1 మా.**

7. <u>ప్రేమ – ఆప్యాయతలు</u> అనే పదబంధాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. **2 మా.**

# SLIP TEST - 17

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 2 = 8 మా.**

కాశీరాజుకు అంబ, అంబిక, అంబాలిక అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారికి కాశీరాజు స్వయంవరం ప్రకటించాడు. తమ్ముడు విచిత్రవీర్యుని కోసం భీష్మాచార్యులవారు స్వయంవరానికి వెళ్ళారు. అక్కడ వాళ్ళందరూ భీష్ముణ్ణి చూసి విచిత్రంగా మాట్లాడారు. బ్రహ్మచర్యంతో ఉంటానని ప్రతిజ్ఞ చేసిన భీష్ముడు స్వయంవరానికి వచ్చాడని ఆశ్చర్యపోయారు. కాశీరాజు కుమార్తెలను ముగ్గురిని చేయిపట్టి తీసుకువెళుతున్న భీష్మునిపై అందరూ యుద్ధానికి వచ్చారు. భీష్మాచార్యులవారు వారందరినీ ఓడించారు.

**ప్రశ్నలు :**

అ) కాశీరాజు కుమార్తెల పేర్లేమిటి ?

ఆ) విచిత్రవీర్యుని సోదరుడు ఎవరు ?

ఇ) భీష్మ ప్రతిజ్ఞ ఏమిటి ?

ఈ)పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేసి రాయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2. క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.** **1 × 4 = 4 మా.**

గాలి, దుమ్ము, ఇసుక వంటి దుమారాల్లో పావురాలు ఎగరటానికి కారణాలేమిటి ?

**3. క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **1 × 8 = 8 మా.**

హనుమంతుడు, జాంబవంతుడు, అంగదుడు వంటి వానరవీరుల సంభాషణను గూర్చి రాయండి.

(లేదా)

త్రిజట స్వప్న వృత్తాంతమును గూర్చి రాయండి.

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. ఉత్తరం చదివాక ప్రేమగా నా తల <u>నిమిరాడు</u> (గీత గీసిన పదానికి అర్థం రాయండి) **1 మా.**

5. సరే, మన <u>కథ</u> దగ్గరకు వద్దాం. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి) **1 మా.**

6. గిరికీలు కొట్టే <u>పావురాలు</u> కనిపిస్తాయి. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి) **1 మా.**

7. శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది. (ఈ వాక్యంలోని అర్థాలంకారాన్ని గుర్తించి రాయండి) **2 మా.**

# SLIP TEST - 18

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 2 = 8 మా.**

ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యుని వద్దకు వెళ్ళడానికి ముందు రోగులకు చేసే చికిత్సను ప్రథమ చికిత్స అంటారు. ఈ విధమైన చికిత్స వలన రోగికి మేలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రమాదాలు జరిగినప్పుడు కానీ, వ్యాధి సోకినప్పుడు కానీ కంగారుపడకుండా ప్రథమచికిత్స చేయాలి. తరువాత తప్పరిసరిగా వైద్యుని సంప్రదించాలి. కనుకనే ప్రథమచికిత్స పెట్టె మనకు అందుబాటులో ఉండాలి.

**ప్రశ్నలు :**

అ) ప్రథమ చికిత్స అంటే ఏమిటి ?

ఆ) ప్రథమ చికిత్స తరువాత ఏం చేయాలి ?

ఇ) రోగికి మేలు జరిగే అవకాశం ఎప్పుడు ఉంటుంది ?

ఈ)ఈ పై పేరా చదివి ఒక ప్రశ్న తయారు చేసి రాయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2. క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 4 = 4 మా.**

హనుమంతుడు సీతమ్మను ఎలా గుర్తించాడు ?

**3. క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 8 = 8 మా.**

"రామరాజ్యం" అనే మాట ఆదర్శమై నిలవటానికి కారణాలేమిటి ?

(లేదా)

హనుమంతుడు శ్రీరామునికి సీతమ్మవారి జాడను గూర్చి నివేదించిన విధం ఏమిటి ?

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. పావురాలకు అద్భుతమైన <u>దిశా పరిజ్ఞానం</u> ఉంటుంది. (గీత గీసిన పదానికి అర్థం రాయండి) **1 మా.**

5. పావురాలు తమ యజమానుల <u>గీము</u>పై చెక్కర్లు కొడతాయి. (గీత గీసిన పదానికి (ప్రకృతి పదం రాయండి)**1 మా.**

6. చిత్రగ్రీవం <u>విశిష్టమైన</u> పావురం (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి) **1 మా.**

7. <u>వన్నెచిన్నెలు</u> అనే పదబంధాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. **2 మా.**

# SLIP TEST - 19

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 2 = 8 మా.**

అభినవగుప్తుడు అఖిల వాఙ్మయాన్ని ప్రభుసమ్మితం, మిత్రసమ్మితం, కాంతా సమ్మితంగా పేర్కొన్నాడు. వేదవాఙ్మయం ప్రభుసమ్మితం. ఇది రాజులా శాసించి చెబుతుంది. పురాణ వాఙ్మయం మిత్రసమ్మితం. ఇది మిత్రునిలా నచ్చచెప్పి బోధిస్తుంది. కావ్య వాఙ్మయం కాంతా సమ్మితం. ఇది ప్రియురాలిగా లాలించి ఆనందింపజేసి విషయాన్ని తెలియబరుస్తుంది. కావ్య రచన కాళిదాసాది కవులకు కీర్తిని కలిగించింది. కొందరు కవులకు ధనాన్ని తెచ్చిపెట్టింది. మరికొంతమంది కవులకు శుభాలను చేకూర్చింది. కావ్యం వలన కావ్యపఠితకు మాత్రమే గాకుండా కావ్య రచయితలకు కూడా సర్వసంపదలు ఒనగూరుతాయి.

**ప్రశ్నలు :**

అ) అభినవగుప్తుడు అఖిల వాఙ్మయాన్ని ఎన్ని రకాలుగా వర్గీకరించాడు ?

ఆ) ఏయే వాఙ్మయాలు ఏయే సమ్మితాలని అభినవగుప్తుడు పేర్కొన్నాడు ?

ఇ) కాళిదాసాది కవులకు కీర్తిని కలిగించింది ఏది ?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేసి రాయండి.

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2. క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 4 = 4 మా.**

రావణుని దహన సంస్కారాలకు అనుమతించమన్న విభీషణునితో శ్రీరాముడు ఏమని పలికాడు ?

**3. క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి. 1 × 8 = 8 మా.**

పెద్ద పక్షులు తమ పిల్లలకు ఆహారాన్ని అందించే విధానమేమిటి ?

(లేదా)

శ్రీరాముడు వానరసైన్యంతో లంకానగరానికి చేరిన విధమును గూర్చి రాయండి.

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. చిత్రగ్రీవం తల్లి <u>కులీన</u> వంశానికి చెందినది (గీత గీసిన పదం అర్థం రాయండి) **1 మా.**

5. చిత్రగ్రీవం తెలివితేటలు <u>సంపాదించుకుంది</u>

(గీత గీసిన పదానికి వ్యతిరేకార్థ పదం రాసి వాక్యాన్ని రాయండి. **1 మా.**

6. వాల్మీకి రామాయణం రాసాడు (ఈ వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి) **1 మా.**

7. సమయ సందర్భాలు అనే పదబంధాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. **2 మా.**

# SLIP TEST - 20

**I. అవగాహన - ప్రతిస్పందన : 8 మార్కులు**

**1.** క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4 × 2 = 8 మా.**

జనపదం అంటే పల్లెటూరు. జనపదాలలో ఉండేవారు జానపదులు. జానపదులు పాడే పాటలను లేదా గేయాలను జానపదాలంటారు. వీటినే ఆంగ్లభాషలో "ఫోక్‌సాంగ్స్" అంటారు. ఉత్తరభారతదేశంలో జానపదాలను "లోక్‌గీత్" లేదా "లోక్‌సాహిత్య" అంటారు. జానపద సాహిత్యం సమిష్టి సంపద. జానపద సాహిత్యం పలువురి చేతులలో పెరిగింది. జానపద సాహిత్య రచనాకాలం స్పష్టంగా ఉండదు. ఇంకా మనకు అందని జానపద సాహిత్యం ఎంతో ఉంది. అందిన మేరకు జానపద సాహిత్యాన్ని భద్రపరచవలసిన అవసరమెంతైనా ఉంది.

ప్రశ్నలు :

అ) జనపదం అంటే అర్థమేమిటి ?

ఆ) జానపదులు ఎక్కడ నివసిస్తారు ?

ఇ) జానపదాలనే హిందీభాషలో ఏమంటారు?

ఈ)పలువురి చేతులలో పెరగటం ఏ సాహిత్య లక్షణం ?

**II. వ్యక్తీకరణ సృజనాత్మకత: 12 మార్కులు**

**2.** క్రింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. **1 × 4 = 4 మా.**

ఉత్తమ, మధ్యమ, అధమ సేవకులు ఎవరు ?

**3.** క్రింది ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి. **1 × 8 = 8 మా.**

రామసేతు నిర్మాణ విధానాన్ని గూర్చి రాయండి ?

(లేదా)

హనుమంతుడు సముద్రలంఘనం చేసిన విధానాన్ని వర్ణించండి ?

**III. భాషాంశాలు : 5 మార్కులు**

4. చిత్రగ్రీవం <u>అడపాదడపా</u> మెడ నిక్కించి చూసేది. (గీత గీసిన పదానికి అర్థం రాయండి). **1 మా.**

5. స్పష్టము + ఐనది (ఈ పదాలను కలిపి రాయండి) **1 మా.**

6. పావురాలు <u>వల్లనిగాలిలో</u> గిరికీలు కొడతాయి (గీత గీసిన పదం ఏ సమాసము) **1 మా.**

7. <u>చిత్రవిచిత్రము</u> అనే పదబంధాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. **2 మా.**